APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | మంగళవారం 6 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 98 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట



- 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!
- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ - మిగతా3లో



## ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

## రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



**అమరావతి**

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర - మిగతా3లో



## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమాసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మెలిన్



## భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి

## గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

- వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?: చంద్రబాబు
- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి - మిగతా3లో



## వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

- కడప టికెట్ కోసం రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారని జగన్‌పై తీవ్ర ఆరోపణలు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- పల్లె పండుగ 3.0, జలజీవన్ మిషన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

**అమరావతి**

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాలతో తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మౌనం వహించడం ఆయన నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల - మిగతా3లో



## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

## ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి

- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం
- భారీ పెట్టుబడులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది
- సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు



## గోరంట్ల అన్న క్యాంటిన్ ఓపెనింగ్ కు... హోం మినిష్టర్ రాక.

**మంత్రి సవితమ్మ సొంత ఖర్చు తో ఏర్పాటు...ఈ నెల 6 న ప్రారంభం.**

**పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.**



**గోరంట్ల అక్టోబర్ 3 తెలుగు స్వరం.** గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద ఈనెల 6న మంత్రి సవితమ్మ స్వంత ఖర్చుతో నిర్మించి ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోం మినిస్టర్ అనిత ముఖ్యఅతిథిగా రాబోతున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం రోజున పట్టణ చివర విజయ్ కుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# కూటమికి రక్షణ కార్యకర్తే..!!

**రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశాడు... ఎంపీ పార్థసారథి.**

**...రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.**

**.....రాష్ట్రానికి మంత్రిని కావచ్చు కానీ ఈ జిల్లా అభివృద్ధికి మాత్రం మొదటి కూలీగానే పనిచేస్తా**

**.....రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్ర పయ్యావుల కేశవ్.**

**పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎంపీ బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కాల్వ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, రమాదేవి.**









# కరువు పై కళ్ళు తెరిచి చూడండి..!!

**......కూటమి ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోరా..?**

**జిల్లాలోని అన్ని మండలాలు తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలి -- ఉషశ్రీ చరణ్ డిమాండ్**

**.....రైతు కన్నీటి చుక్క నేలపై పడనివ్వం.. అన్నదాతలకు అండగా ఉషశ్రీ చరణ్ పోరాటం..!!**

**రొద్దం తాసిల్దార్ కార్యాలయం ముందు ఉషశ్రీ చరణ్ ధర్నా.**



**రొద్దం అక్టోబర్ 5 తెలుగు స్వరం.**

శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉషశ్రీ చరణ్ నిరసన చేపట్టి, తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా తీవ్ర కరువు పరిస్థితులతో అల్లాడుతున్నా కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ రొద్దం మండలంలో వర్షపాతం అత్యల్పంగా ఉండటంతో బోర్లు ఎండిపోయి, పెన్నా నదిలో నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రొద్దం మండలాన్ని కేవలం మధ్యస్థ కరువు మండలంగా కాకుండా తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ బృందాన్ని రప్పించాలని కోరారు. అక్టోబర్‌లో జరిగే తదుపరి మూల్యాంకనంలో రొద్దం మండలాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని రైతుల - మిగతా3లో

# ఈ-పంట నమోదు 100% పూర్తి కావాలి..!!

**.....జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : .....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం, అక్టోబర్ 5 తెలుగు స్వరం.**



జిల్లాలో ఈ-పంట నమోదు 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఈ పంట నమోదు, మంచినీటి సమస్య, వి బి జి రాంజీ పనుల పురోగతి, స్కూల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో పంట వేసిన రైతులందరూ ఈ-పంట నమోదు 100% పూర్తిచేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా తమ పంట ఈ పంట నమోదు కాలేదని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతు వేసిన ప్రతి పంటకు నష్టపరిహారం అందాలంటే ఈ-పంట నమోదు తప్పక చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలందరికీ వి బి జి రాంజీ ద్వారా పనులు కల్పించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టడంతో ప్రతి గ్రామపంచాయతీలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంపీడీవోలు ఉపాధి పనుల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలన్నారు. నీటి సరఫరా చేసే వైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సాలు రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శైలజ, డ్వామా పిడి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మర్రిమానులో బొటానికల్ గార్డెన్‌కు కేటాయించిన స్థల పరిశీలన



నంబులపూలకుంట, అక్టోబర్ 5 తెలుగు స్వరం (బ్యూరో) నంబులపూలకుంట మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఇటీవల జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ టూరిజం అధికారులు ప్రతిపాదించిన బొటానికల్ గార్డెన్‌కు కేటాయించిన స్థలాన్ని టూరిజం కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం సందర్శించి పరిశీలించినట్లు డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్రనాయక్ తెలిపారు. శివ ఘాట్ వద్ద ప్రతిపాదిత స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులు, రహదారి సౌకర్యాలు మరియు బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి అవసరమైన ఇతర అంశాలను పరిశీలనకు వచ్చిన ప్రతినిధుల బృందం పరిశీలించింది. స్థల పరిశీలన సందర్భంగా సంబంధిత అధికారులు, ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని అవసరమైన వివరాలను ప్రతినిధుల బృందానికి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణుమూర్తి, మర్రిమాను కమిటీ సభ్యులు నారాయణస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరువు పై కళ్ళు తెరిచి చూడండి..!!

-మొదటిపేజీ తరువాయి

వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వైయస్‌ఆర్ సీపీ తరఫున డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లోనే ఇంకా భారీగా బకాయిలు ఉన్నాయని, పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.25 వేలు, పంటలు వేయలేని రైతులకు రూ.15 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే డిమాండ్ చేసిన విషయాన్ని ఉషశ్రీ చరణ్ గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో రైతుల పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించిందని, నేడు రైతులపై అదనపు భారాలు మోపుతున్నారని విమర్శించారు. రైతులు కరువుతో అల్లాడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించిన ఉషశ్రీ చరణ్ ప్రజల ఓట్లతో పదవులు పొందిన మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి ఇప్పుడు రైతుల పక్షాన నిలబడి తమ బాధ్యతను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. రొద్దం రైతుల సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత మంత్రి, ఎంపీపై ఉందని స్పష్టం చేశారు. రైతులు కన్నీరు పెడుతుంటే వారి తరఫున మాట్లాడాల్సిన సమయంలో మౌనం ఎందుకు..? రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా పదవులు కాదా..? అని ఉషశ్రీ చరణ్ నిలదీశారు. రొద్దం మండలానికి చెందిన ఎంపీ పార్థసారథి కనీసం ఇప్పటికైనా ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, మంత్రి సవిత రొద్దం రైతుల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెన్నా నది, చెరువుల్లో నీరు లేకపోవడం, ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోతున్నాయని ఉషశ్రీ చరణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ తరలింపుపై తూతూమంత్రంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల పరిరక్షణపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# కూటమికి రక్షణ కార్యకర్తే..!!

**అనంతపురం, అక్టోబర్ 05 : తెలుగు స్వరం.** –లిసింగనమల మండలంలోని రాచేపల్లి పంచాయతీలో ఉన్న అలంకరాయుని పేటలో సోమవారం సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికె.పార్థసారథి, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలంకరాయుని పేటలో సలకంచెరువు వెళ్లే మార్గంలోని కూతులేరు వంకపై రూ.3.50 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు భూమిపూజ చేశారు. అలాగే పల్లె పండుగ--3.0లో భాగంగా రెండు సీసీ రోడ్లు, రెండు బస్సు షెల్టర్లు, రెండు వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. అంతకుముందు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ?ఈ రోజు మేమందరం వేదిక మీద కూర్చుని ఉన్నామంటే, కార్యకర్తలు పల్లెల్లో కట్టెలు పట్టుకుని నిలబడి, ఎలక్షన్లలో కష్టపడి పోరాడడమే కారణం అని అన్నారు. అంగీలు చించుకుని, ఏ కష్టానికైనా సిద్ధపడి నిలబడిన మీ త్యాగాలను మేము పొద్దునా, రాత్రి ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం అని, ప్రతి ఒక్కరికి సలాం చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో ఎదురైన కష్టాలను, కన్నీళ్లను, బాధలను, ఫ్యాక్షన్ అణచివేతలను దగ్గరుండి చూశామని, ఫ్యాక్షన్‌ను తట్టుకుని నిలబడిన నాయకత్వాన్ని, బలైపోయిన కుటుంబాలను గుర్తుపెట్టుకున్నాం అని, ఆ త్యాగాల ప్రతిరూపమే నేడు ఈ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి అని పేర్కొన్నారు. ?నాడు ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల ప్రజలకు అండగా నిలిచే నాయకుడు లేని పరిస్థితి ఉండేదని, కానీ నారా చంద్రబాబు నాయుడు గారు గట్టిగా నిలబడి, జిల్లాకు సాగు నీరు తెచ్చి, పరిశ్రమలు నెలకొల్పి, అభివృద్ధి బాటలో నడిపించారని, కాలర్ ఎగరేసి చెప్పేలా జిల్లాను తీర్చిదిద్దారన్నారు. ?గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, మనం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే చేసి చూపించామని, 100 రోజుల్లోనే హంద్రీ-నీవా కాలువ పంప్‌ల సంఖ్యను 6 నుండి 12కి పెంచి, 700 కిలోమీటర్లకు పైగా లైనింగ్ పనులు పూర్తి చేసుకున్నామని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు.?రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తే, గత ప్రభుత్వం రూ. 9.74 లక్షల కోట్ల భారీ అప్పుల భారాన్ని, ఉద్యోగుల బకాయిలను, కార్పొరేషన్ల బిల్లుల బకాయిలను మన నెత్తిపై పెట్టి వెళ్లిందని, అయినప్పటికీ, ఎన్ని కష్టాలు ఉన్నా సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నాం. అభివృద్ధి అనేది కూటమికి ఒక "బ్రాండ్" అని అన్నారు. నేను ఈ రాష్ట్రానికి మంత్రిని కావచ్చు, కానీ ఈ జిల్లాకు మాత్రం "మొదటి కూలీ"గానే పనిచేస్తానని ?ఈ జిల్లాలో అడుగుపెట్టిన రోజే చెప్పానని, ఈ రోజుకీ అదే మాటపై నిలబడి, ఒక కార్యకర్తగా, ఒక కూలీగా మీ సేవలో పనిచేయడానికి గర్వపడుతున్నానన్నారు. రాయలసీమలోనే కూటమికి కంచుకోటలా నిలిచిన ఈ జిల్లా గౌరవాన్ని ఎల్లప్పుడూ కాపాడుతామని స్పష్టం చేస్తున్నానన్నారు.ప్రతినెల మొదటి తారీఖున ఉద్యోగుల జీతాలు, పింఛన్లు చెల్లించడానికే రాష్ట్ర ఆదాయం సరిపోతోందన్నారు. ?ప్రతి నెలా దాదాపు రూ. 95,000 కోట్ల నుంచి రూ. 99,000 కోట్లు కేవలం ఉద్యోగులు, వారి పింఛన్లకే వెచ్చిస్తున్నామని, ?గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల భారం వల్ల మరో రూ.2,000 కోట్ల మేర కొరత ఏర్పడుతోందన్నారు. ?ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాలువలు, రోడ్లు, పాఠశాలల భవనాలు, పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామన్నారు. ?రూ. 70,000 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హైవేల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.?పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని, రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ?దేశంలోకి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. ?పుట్టపర్తి ప్రాంతంలో ఫైటర్ జెట్ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు ద్వారా రాబోయే 10 ఏళ్లలో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని, ?కేవలం 21 రోజుల్లోనే



తమిళనాడు నుంచి ఈ ప్రాజెక్టును మన రాష్ట్రానికి తీసొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ?ప్రజల కష్టాలను ఆలకించి, వారికి అందుబాటులో ఉండటమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ?రాబోయే 2029 ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కూటమి జెండాను పునరావృతం చేసేలా ప్రతీ కార్యకర్త, నాయకుడు సమన్వయంతో కృషి చేయాలన్నారు.అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ?సొంత ఊరిపై ఉన్న మమకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారి చొరవ అభినందనీయమని, గ్రామంలోని సమస్యలను గుర్తించి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అలంకరాయనపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు వాటర్ ప్లాంట్లు, బస్ షెల్టర్లు, సిసి రోడ్లు, బ్రిడ్జీలు వంటి అనేక మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కన్న ఊరికి సేవ చేయాలనే ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టి సర్వనాశనం చేశారన్నారు. కరువు పీడిత అనంతపురం జిల్లాలో సాగునీరు, తాగునీరు అందించేందుకు హంద్రీ-నీవా ప్రాజెక్టుకు రూ. 3,000 కోట్లకు పైగా వెచ్చించి కుప్పం వరకు నీళ్లను అందించడం జరిగిందన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఎక్కడ చూసినా సంక్షేమం, అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి మరియు రాష్ట్ర పురోగతికి చంద్రబాబు నాయుడి గారి కూటమి ప్రభుత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉన్న అలంకరాయునిపేట గ్రామాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మరియు ఎమ్మెల్యే శ్రావణిల ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి జరగలేదని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పరిపాలనలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా వర్షం వస్తే దాటలేని పరిస్థితిలో ఉన్న అలంకరాయనిపేట వద్ద రూ. 3.50 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనివల్ల స్థానిక రైతులు, విద్యార్థులు, వ్యాపారుల దశాబ్దాల సమస్య తీరనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సింగనమల నియోజకవర్గాన్ని- మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల కాలంలో సింగనమల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 3,000 కోట్ల భారీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక సహకారంతో నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి గురైన ఎంపిఆర్ ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారంగా రూ. 5.50 కోట్లతో మిడ్ పెన్నార్ మోడర్నైజేషన్ గేట్ల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నీళ్ల అందించే దిశగా చర్యలు వేగవంతం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు, కెనాల్ పనులు, పాఠశాలలు మరియు ఆసుపత్రుల మరమ్మతులకు ప్రాధాన్యతనిచ్చామని, గత రెండేళ్లలో సింగనమల నియోజకవర్గ మౌలిక వసతులు, అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడి గారి సహకారంతో కోట్లాది వెచ్చించడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు (కొళాయిలు) అందించే దిశగా మొదటి విడత కింద రూ. 21 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి దూరదృష్టితో వ్యవహరిస్తున్నారని, మదనపల్లెలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో సహా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సాంకేతికతను జోడించి వ్యవసాయం, ఉద్యానవన రంగాలను ఆధునీకరిస్తూ రైతు బిడ్డలకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తూ "గ్రామ స్వరాజ్యం" దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నియోజకవర్గ ప్రజలకు, కష్టపడిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు.మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తీవ్ర నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధికి నోచుకోని అలంకరాయనిపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.?గ్రామాభివృద్ధిలో భాగంగా రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జ్ నిర్మాణ పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గత చీకటి యుగం నుంచి బయటపడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం "స్వర్ణాంధ్రప్రదేశ్" లక్ష్యం వైపు వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. కేవలం సింగనమల నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధి ఒక స్పోర్టివ్, పాజిటివ్ పాలిటిక్స్ తో తమ నియోజకవర్గాలను పోటీపడి మరీ అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోలార్ ప్రాజెక్టులు, పుట్టపర్తి వద్ద ఏరోస్పేస్ ప్రాజెక్ట్, పెనుగొండలో కియా మోటార్స్ రూ. 13,000 కోట్ల పెట్టుబడులు మరియు హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సి ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా కరువు ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.?పింఛన్ మొత్తాన్ని రూ. 3,000 నుంచి రూ. 4,000కి పెంచి, నెలాఖరుకల్లా క్రమం తప్పకుండా అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు మరియు అన్నదాత సుఖీభవ కింద రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ?భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో గానీ, ఇతర ఎన్నికల్లో గానీ రాష్ట్ర అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసే ప్రభుత్వానికే మద్దతుగా నిలవాలన్నారు.లి

ఈ కార్యక్రమంలో ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, నాయకులు పరిటాల శ్రీరామ్, ఆలం నరసానాయుడు, ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు ఉలవలు పంపిణీ



**సోమందేపల్లి, అక్టోబర్ 5 తెలుగు స్వరం:** మండలం లోని పందిపర్తి గ్రామంలో స్వర్ణ గ్రామ సిబ్బంది నరేష్, టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, భానుమూర్తి లు సోమవారం రైతులకు ఉలువలు పంపిణీ చేశారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందజేసిన ఉలవలు రబీలో ప్రత్యామ్నాయ పంటలుగా సాగు చేయాలని వ్యవసాయ అధికారులు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూర్తి, శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, బూత్ కన్వీనర్ శాంతరాజ్, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ ఉంది భయపడవద్దు.

రాయలసీమ సమావేశాలు విజయవంతం.

అందరికి అభినందనలు,వచ్చినవారికి కృతజ్ఞతలు. ఎం వి రామారావు.




**అమరాపురం అక్టోబర్ 5, తెలుగు స్వరం,** వెటరన్ జర్నలిస్టులు అనే యూనియన్ ఉందని,వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మన సభ ద్వారా ప్రజలకూ,ప్రభుత్వానికి పత్రికలు తెలిపాయి. అందుకు భయపడవద్దని రాష్ట్ర వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎం.వి. రామారావు తెలిపారు.నాయకులు రాకపోయినా సమాచారం ఆగదుకదా. మనలోని చిన్న చిన్న విభేదాలు మరచి అందరూ ఐక్యంగా ఉండాలి. జిల్లాల్లో ముఖ్యంగా అందరూ కలిసికట్టుగా ఉండి కమిటీలను పటిష్టం చేయాలి. మన యూనియన్ ను ఆర్థికంగా పటిష్టం చేయడానికి కొత్త సభ్యత్వాలను చేర్చాలి. రాబోయే ఉత్తరాంధ్ర, విజయవాడ సమావేశాలకు ఖర్చులు ఉన్నాయి. తప్పనిసరిగా కొత్త వారిని సభ్యులుగా చేర్చాలని కోరుతున్నాం. అని తెలిపారు. ఉత్తరాంధ్ర సమావేశాలు నవంబరులో తప్పనిసరిగా విశాఖ లో జరపాలి. అందుకు ఆయా ప్రాంత సభ్యులు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలి.మీరు ఒక సారి సమావేశమై చర్చించాలి అని సూచించారు. రాయలసీమ సమావేశాలకు లక్ష్మీనారాయణ చాలా బాగా కష్టపడి తన సొంత డబ్బు ఖర్చు చేసాడు. వ్యక్తిగతంగా ఖర్చు చేయకండా ఖర్చులు తగ్గించి, దాతలను గుర్తించి ఉపయోగించుకోవాలి. కేవలం మీటింగ్ హాల్, భోజనం తదితరాల వరకూ దాతలను చూసుకోవాలి.మిగిలిన చిన్న చిన్న ఖర్చులు ఐదు ఆరు వేలు మించి దాటకుండా చూడాలి. యూనియన్ నుంచి కమిటి ఆమోదంతో మనకున్న తక్కువ నిధుల్లో ఇవ్వగలం. రాబోయే విజయవాడ సమావేశాలకు ఖర్చులు ఉంటాయి. కావున రాష్ట్ర కమిటీని కేవలం సభ్యత్వ రుసుం మరింత మంది ఇచ్చేలా చూడలని రామారావు, వెంకటరత్నం తెలిపారు.

## గ్రామ సచివాలయ సిబ్బందికి నోటీసులు...

**తెలుగు స్వరం కథనానికి స్పందన...**



నంబులపూలకుంట, మండలంలోని పెట్టబల్లి గ్రామ సచివాలయం శనివారం రోజున సచివాలయ సిబ్బంది మధ్యాహ్నానికి మూసివేశారని కథనాన్ని తెలుగు స్వరంలో ప్రచురితమైంది, అందుకు స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి పెడబల్లి సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు సచివాలయ సిబ్బంది మూసివేసిన కారణాలపై వివరణ ఇవ్వాలని సిబ్బందికి సూచించినట్లు డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు. మండలంలో గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయాలకు సమయపాలన పాటించకుండా డుమ్మా కొట్టే సిబ్బంది పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు.

## రైతులకు న్యాయం చేయండి

**తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు....**



**నంబులపూలకుంట, అక్టోబర్ 5 తెలుగు స్వరం ( బ్యూరో)** మండలంలోని వంకమద్ది గ్రామములో జరిగిన రీ సర్వేలో 217 మంది సాగు చేసుకుంటున్న రైతులకు భూమి లేకుండా చేశారంటూ సోమవారం తాహసిల్దార్ లక్ష్మమ్మకు సిపిఎం నాయకులు నాగరాజు వీరితోపాటు రైతులు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ 2004లో 217 మందికి పాస్ పుస్తకాలు రెవిన్యూ అధికారులు అందజేశారు. రైతులు బ్యాంకు రుణాలు పొందారు. ప్రస్తుతం రీ సర్వేలో పాస్ బుక్ పొందిన రైతుల వివరాలు రికార్డులలో లేవని సర్వే బృందం వెల్లడించడంతో రైతులు ఆందోళన చెంది తమకు న్యాయం చేయాలని తాహసిల్దార్ లక్ష్మమ్మను కోరారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు భూ పంపిణీ చేస్తామని అప్పట్లో సర్వే చేసిన అధికారులు రైతుల నుంచి రూలక్షల్లో వసూలు చేసుకుని సొమ్ము చేసుకున్నారనీ నాగరాజు మండిపడ్డాడు. రైతుల సమస్య పైన ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ దేవేందర్ నాయక్ రైతులకు తెలిపారు.

## అలంకరాయునిపేటలో అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఎంపీ నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్, మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**



**పెనుకొండ అక్టోబర్ 5 తెలుగు స్వరం:** శింగనమల నియోజకవర్గంలోని అలంకరాయునిపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మడకశిర ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆహ్వానం మేరకు హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన బస్‌షెల్టర్‌ను, మరో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ బీకే పార్థసారథి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాలుకూరులో ఉలవలు పంపిణీ చేసిన తెదేపా నాయకులు.



**అమరాపురం అక్టోబర్ 5, తెలుగు స్వరం,** అమరాపురం మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో సోమవారం రైతు సేవా కేంద్రాల్లో సచివాలయ సిబ్బంది స్థానిక దేశం పార్టీ నాయకుల చేతులమీదుగా రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. టీడీపీ పార్టీ నాయకుడు పంచాయతీ కన్వీనర్ ఆనందకుమార్ యూనిట్ ఇంచార్జ్ రామన్న బూతు ఇంచార్జ్ శాంత వీరప్ప లెజెండ్ నాగరాజు మాజీ డీలర్ శ్రీనివాసు మాజీ సర్పంచ్ ప్రకాష్ దేశం పార్టీ సీనియర్ నాయకుడు వివేక్ డీలర్ హిమంత రాజు బూత్ ఇంచార్జ్ జయరామప్ప, రైతులు రైతు సేవా కేంద్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోద పంచాయతీలో పశుదాన పంపిణీ

**మంత్రి సవిత ఆదేశాలతో లబ్ధిదారులకు పశుదానం అందజేత**



**పరిగి అక్టోబర్ 5 తెలుగు స్వరం:** బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు పరిగి మండలంలోని మోద పంచాయతీలో పశుదాన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు పశు దానాన్ని అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడే కుటుంబాలకు పశుదాన పంపిణీ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. పశుసంపదను అభివృద్ధి చేసుకోవడం ద్వారా కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరడంతో పాటు జీవనోపాధికి భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాయకులు సూచించారు. పశు దానం అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైమాన్ కమిటీ సభ్యుడు సంజీవరాయప్ప, సంబంధిత అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల నడుమ టైచి ఎండీ జన్మదిన వేడుకలు

**నిరుపేదలకు అండగా నిలుస్తున్న టైచి ఎండీ జేమ్స్ లీ**





**గోరంట్ల అక్టోబర్ 5 తెలుగు స్వరం:** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న టైచి పరిశ్రమలో సంస్థ ఎండీ జేమ్స్ లీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల నడుమ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది జేమ్స్ లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని పలువురు కొనియాడారు. కార్మికులతో కలిసిమెలిసి సంస్థ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, నిరుపేదలకు వివిధ రూపాల్లో అండగా నిలుస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న జేమ్స్ లీ సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ హెచ్‌ఓడీలు శివశంకర్, మారుతీ ప్రసాద్, రామ్మోహన్, కాంట్రాక్టర్లు కేశవ, రామస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**ఆర్డీఓకు అర్జీ సమర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం**



**పెనుకొండ, అక్టోబర్ 5 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ భూమిలో 18 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు పెనుకొండ ఆర్డీఓకు అర్జీ సమర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బాలస్వామి ఆధ్వర్యంలో ఈ అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. పెనుకొండ పట్టణంలోని సర్వే నంబర్ 272లో 5 ఎకరాల 70 సెంట్ల ప్రభుత్వ భూమిలో సుమారు 250 మంది ఇల్లు లేని నిరుపేదలు గత 18 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. గతంలో ఇంటి నివేశ స్థలాల కోసం అధికారులను సంప్రదించినప్పటికీ పట్టాలు మంజూరు కాలేదన్నారు. పట్టాల కోసం నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించి స్టేటస్‌కో ఉత్తర్వులు పొందారని, సంబంధిత ఉత్తర్వుల ప్రతిని అధికారులకు అందజేసినట్లు తెలిపారు. పలుమార్లు తహసీల్దార్ కార్యాలయాలు, సచివాలయాల చుట్టూ తిరిగి వ్యక్తిగతంగా అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల పరిధిలో ఉన్న సుమారు 250 మంది లబ్ధిదారుల పేర్లతో కూడిన జాబితాను అర్జీతో పాటు ఆర్డీఓకు అందజేశారు. నిరుపేదల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అర్జీపై స్పందించిన ఆర్డీఓ.. సంబంధిత అంశంపై విచారణ చేపట్టి, అర్హతలను పరిశీలించిన అనంతరం పట్టాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మహిళా సమాఖ్య సత్యసాయి జిల్లా నాయకురాలు అంజనమ్మ, బేబీ, రామాంజనమ్మ, శ్రీకృష్ణదేవరాయలు కాలనీ సీపీఐ కాలనీ ఇన్‌చార్జ్ జయమ్మ, శంషాబాద్ సమీరా, శ్రీనివాసులు, నాగరాజు, బి.క్రాంతి, బి.రాజు, కె.ఆదినారాయణ, వజ్రం వెంకటేశు, అస్మదా, అంజిత, పి.ప్రమీల, సరోజమ్మ, రేష్మ, నబీ మున్నిషా, లక్ష్మి, నరసమ్మ, నాగమణి, పెద్దక్క, హసీనా, లక్ష్మీదేవి, మంజుల, విజయలక్ష్మి, హనుమక్క, నజియా పర్వీన్, పద్మభాయ్, పి.హేమావతి, నాగమ్మ, అనిత, డి.అనురాధ, శాతాజ్, మీనా, సునీత, గౌరమ్మ, కులయమ్మ, మాణిక్యమ్మ, నూరీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులపై నిర్బంధాన్ని ఎత్తివేయాలి

**అక్రమ కేసులు, సస్పెన్షన్లు వెంటనే ఉపసంహరించాలి: సీఐటీయూ**



**పెనుకొండ అక్టోబర్ 5 తెలుగు స్వరం:** స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, ఉద్యోగులపై నమోదు చేసిన అక్రమ కేసులు, సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు పెనుకొండ పట్టణంలోని స్వర్ణ గ్రామ వార్డు సచివాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు బాబావలి మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులు చేపట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నించిందని ఆరోపించారు. ముందుగానే అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ సెప్టెంబర్ 26న అనుమతి నిరాకరించిందన్నారు. మహిళా ఉద్యోగులను సైతం పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడిందని విమర్శించారు. చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా వందలాది మంది ఉద్యోగులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని, కనీసం మంచినీరు, ఆహారం కూడా అందించకుండా దుర్మార్గంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. అయినప్పటికీ ధర్నా చౌక్‌లో మొక్కవోని దీక్షతో ఆందోళనను విజయవంతంగా నిర్వహించిన సచివాలయ ఉద్యోగులను సీఐటీయూ అభినందించింది. ధర్నా అనంతరం 45 మంది ఉద్యోగులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం 'గొంతెమ్మ కోర్కెలు'గా చూడకూడదని అన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు అమలు కావాల్సిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, నేషనల్ ఇంక్రిమెంట్లు, ప్రభుత్వం వల్ల ఆలస్యమైన ప్రొబేషన్ కాలానికి సంబంధించిన తొమ్మిది నెలల జీతం బకాయిలు తదితర ప్రయోజనాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే జీవో నెం.5 పేరుతో చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంఖ్యను కుదించడం వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులపై పని భారం పెరిగిందని తెలిపారు. కొన్ని విభాగాల ఉద్యోగులకు అదనపు సచివాలయాల పనిని అప్పగించడం సరికాదన్నారు. హెల్త్ సెక్రటరీలపై సచివాలయ పనులతో పాటు వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించిన అనేక సర్వేలు, యాప్‌ల భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే సచివాలయ ఉద్యోగులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు ఐక్యంగా చేస్తున్న పోరాటాలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలు ఆర్థిక సహాయం



**సోమందేపల్లి అక్టోబర్ 5 తెలుగు స్వరం:** మండలం లోని నాగినాయనిచెరువు కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గంగాధర్ అనారోగ్యం గత నెల 22 వ తేది స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కుటుంబం కి అన్నివిధాలా టీడీపీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేషులు, పట్టణ అధ్యక్షులు సూరి, నాయకులు సిద్దలింగప్ప, రామకృష్ణ, హరి, శ్రీరాములు, నరసింహులు, కిష్టప్ప, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోరంట్లలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం

**మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్ హాజరు**

**7 నుంచి 10 వేల మందితో భారీ ర్యాలీకి కూటమి నేతల సన్నాహాలు**



**గోరంట్ల అక్టోబర్ 5 తెలుగు స్వరం:** గోరంట్లలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కూటమి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి అనితతో పాటు మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరుకానున్నారు. మంత్రులకు ఘన స్వాగతం పలికేందుకు కూటమి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సుమారు 7 నుంచి 10 వేల మంది ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు గోరంట్ల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, టీడీపీ నాయకుడు నిమ్మల శ్రీధర్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోరంట్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మంత్రి సవిత ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో భోజనం అందుబాటులోకి రావడంతో ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దళిత రైతు భూమి మాయంపై కలెక్టరేట్ లో కలకలం

**ఆన్ లైన్ రికార్డుల తొలగింపుపై జాయింట్ కలెక్టర్ సీరియస్**

**3.50 ఎకరాల పునరుద్ధరణకు ఏడీకి ఆదేశాలు**

**రికార్డుల అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశం**



**పుట్టపర్తి, అక్టోబర్ 5 : తెలుగు స్వరం** తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 509-1ఏ లో దళిత రైతు కుటుంబానికి చెందిన 3.50 ఎకరాల భూమిని ఎలాంటి నోటీసులు లేకుండా ఆన్ లైన్ రికార్డుల నుంచి తొలగించడంపై జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాధితురాలు ఎం.తులసమ్మ, బీఎస్పీ, ఆర్ ఎస్పీ బహుజన సంఘాల నాయకులతో కలిసి పుట్టపర్తి రైల్వే స్టేషన్ ప్రక్కన ఉన్న రెవెన్యూ భవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి భూమిని తిరిగి ఆన్ లైన్ లో పునరుద్ధరించాలని జిల్లా ఏడీ (సర్వే)ను ఆదేశించారు. ఈ సందర్భంగా బాధితురాలు తులసమ్మ మాట్లాడుతూ తన అత్త సాకె పెద నారమ్మ పేరిట 1994 సివిల్ కోర్టు డిక్రీ, పాత డీ-పట్టా, ఫసలీ రికార్డులు, 2012 పీఏసీఎస్ రుణం ఆధారంగా ఖాతా నెం.465లో భూమి ఆన్ లైన్ లో ఉండేదని తెలిపారు. 2025 జనవరిలో అత్త మృతి చెందిన వెంటనే అప్పటి వీఆర్వో రాముడు, సర్వేయర్ అయూబ్ ఖాన్ రీ-సర్వే పేరుతో ఏకపక్షంగా తొలగించి హిస్టరీలోకి మార్చారని ఆరోపించారు.పత్రికల్లో కథనాలు రావడంతో వీఆర్ఏ అశోక్, కొందరు స్థానికులు ఈ నెల 13న విచారణ సమయానికి ఎమ్మార్వో కార్యాలయంలో ఫైళ్లు మాయం చేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. బాధితుల ఆవేదన విన్న జేసీ నోటీసులు లేకుండా తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి విచారణకు ఆదేశించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తాడిమర్రి ఎమ్మార్వో కాలయాపన చేయడం తగదని బీఎస్పీ, ఆర్ ఎస్పీ నాయకులు విమర్శించారు. జేసీ ఆదేశాల మేరకు వెంటనే భూమిని ఆన్ లైన్ లో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాడిమర్రి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. జేసీ స్పందనతో న్యాయం జరుగుతుందనే ధైర్యం వచ్చిందని తులసమ్మ తెలిపారు.

## పెనుకొండ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మదన్ మోహన్

**అటవీ సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తా- మదన్ మోహన్**



**పెనుకొండ అక్టోబర్ 5 తెలుగు స్వరం:** పెనుకొండ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా మదన్ మోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాల పరిరక్షణతో పాటు అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అటవీ శాఖ సేవలను సమర్థవంతంగా అందిస్తామని పేర్కొన్నారు. ఇంతకుముందు అటవీ క్షేత్ర అధికారిగా విధులు నిర్వహించిన ఈ.జె. శ్రీనివాసులు రెడ్డి పలమనేరు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది నూతన రేంజ్ అధికారి మదన్ మోహన్‌కు శు భాకాంక్షలు తెలిపారు.

## పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పన

**అక్టోబర్ 16న తుది జాబితా ప్రచురణ: ఆర్డీఓ ఆనంద్‌కుమార్**



**పెనుకొండ అక్టోబర్ 5 తెలుగు స్వరం:** ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందిస్తున్నామని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్ తెలిపారు. సోమవారం పెనుకొండ ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిబంధనల మేరకు చేపడుతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అక్టోబర్ 16న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881